

# ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలి

2

సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం । 10 । జూన్ । 2025 పేజీలు 5



# హస్తంలో హీట్?

- సుదర్శన్ రెడ్డికి కేబినెట్‌లో చోటు దక్కపోవడమే కారణం
- ఆయన అనుచరుల్లో అసంతృప్తి
- 31 మంది పార్టీ పదవులకు రాజీనామాలు
- ఆయన సైతం రాజీనామా చేస్తానని హెచ్చరిక
- నచ్చజెప్పిన మీనాక్షి నటరాజన్
- మరోసారి విస్తరణలో మంత్రి పదవి?
- ఈ హామీతో శాంతించిన అనుచరులు, పార్టీ నేతలు


3



# భూభారతితో సమస్యలు పరిష్కారమయ్యేనా?

4

5



తల్వేద - నందిపేట్ రోడ్డుపై కూలిన చెట్టు





# గాలివాన బీభత్సం

5

- కూలిన చెట్లు .. ఆర్ అండ్ బి రోడ్డు పై విరిగిపడిన చెట్టు
- విద్యుత్ సరఫరాలో అంతరాయం .. దెబ్బతిన్న కరెంటు పోల్స్
- కాలేజ్ వద్ద తెగిన 11 కేవీ ట్రాన్స్ ఫార్మర్ వైరు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థతో ఇళ్లలోకి వరద

# ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పునఃప్రారంభం

సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష



**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 09 :** మహిళా సమాఖ్య కార్యకలాపాల నిర్వహణ కోసం ఆయా జిల్లాలలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, నవంబర్ నెల లోపు పూర్తి చేసేలా చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తో కలిసి మంత్రి సీతక్క, బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతలను మహిళా సంఘాలు సమర్ధవంతంగా నిర్వహించాయని, ఇప్పటికే 90 శాతం వరకు 12 లక్షల 83 వేల పైచిలుకు యూనిఫామ్ ల స్టిచ్చింగ్ పూర్తయ్యిందని అభినందించారు. మిగతా పది శాతం పనులను కూడా వేగంగా జరిపించాలని, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరగాలని, ప్రజాప్రతినిధులను సమన్వయము చేసుకుని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, విష సర్పాలు, క్రిమి కీటకాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా అంగన్వాడీలను బలోపేతం చేయాలని, అవసాన దశలో ఉన్న సెంటర్లను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు. అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల అనేక కుటుంబాలు బాగు పడతాయని మంత్రి సూచించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ వారిని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని అన్నారు. మహిళలు వ్యాపారాల నిర్వహణ కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీల వల్ల ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాలలో వారిని విరివిగా చేర్పిస్తూ, మహిళా సాధికారత సాధన లక్ష్యానికి చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి పది రోజుల్లో గుర్తించాలని గడువు విధించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, 100 శాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల మంది ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతులపై విజయవంతంగా శిక్షణ అందించామని అన్నారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ బడులను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, పనితీరు మెరుగుపడేలా, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ, డీపీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, ఏపీడీ రవీందర్, ఐకెపి డీపీఎం సాయిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారిణి ఎంపిక



నిజామాబాదు ఆర్ సి ప్రజాజ్యోతి డిచ్పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కి చెందిన విద్యార్థిని శైలు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ నళిని మేడం తెలిపారు ఈ నెలలో 4వ తేదీ నుండి 6 ఆరవకు నల్గొండలో రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి బీహార్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటుంది తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపల్ సప్న మేడం స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జ్యోష్న వ్యాయమ ఉపాధ్యాయురాలు నర్మద మరియు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు



## దేవాదాయ కమిటీ చైర్మన్ గా దోర్ల సంతోష్ రెడ్డి ఎన్నిక

**ధర్పల్లి,జూన్ 09 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని దుబ్బాక గ్రామంలో గల ప్రాచీన నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్ గా దోర్ల సంతోష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా కూర నర్సయ్య, కార్యదర్శిగా మీసా హరీష్, దేవదాయ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవదాయ కమిటీ నూతన చైర్మన్ దోర్ల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే మహిమోన్విత ఆలయ క్షేత్రంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. దేవదాయ కమిటీ చైర్మన్ గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 135 ఫిర్యాదులు

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 09 :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు శిక్ష

**నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 9:** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 33 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ సార్ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ 9న కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందర హాజరుపరచగా 30 మందికి రూ.57 వేలు జరిమానా విధించారు. అచంపేట కు చెందిన రాజపుత్ బాలకృష్ణ, సిరికొండ కు చెందిన మూల రాజేశ్వర్ లకు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. అనాంపల్లి కి చెందిన కొత్తూరి గంగాధర్కి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

## బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు

జిల్లా అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశం

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 09 :** బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు

# మూలవాసుల ఆదర్శ గురువు జాదోనాంగ్

**జూన్ 10: జాదోనాంగ్ 120 వ జయంతి రోజు**



**గుమ్మడి లక్ష్మీనారాయణ,సామజిక రచయిత**

**రామారెడ్డి జూన్ 09 (ప్రజా జ్యోతి)** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారిలో గిరిజనులు ఉన్నారు కానీ, చరిత్రలో వారు విస్మరించబడిన యోధులుగానే మిగిలిపోయారు. అలాంటి గిరిజనులలో గురుస్థానంలో నిలిచిన వారిలో మణిపూర్ కు చెందిన జాదోనాంగ్ ప్రసిద్ధులు. 'అజాదీ కా అమృత్ మహోత్సవం' లో భాగంగా ఆ వీరులను మననం చేసుకునే సందర్భం లో జాదోనాంగ్ ముఖ్యులు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సంఘ సంస్కర్తగా, ధర్మ భోధకురాలిగా, ధైర్య సాహసాలు ప్రదర్శించి గిరిజనులలో తొలిసారిగా పద్మ భూషన్ బిరుదును పొందిన 'రాణీ మా గైడిన్యూ' ను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన గురువు జాదోనాంగ్. ఆయన రాంగ్ మెయి తెగకు చెందినవారు. 1905 జూన్ 10న మణిపూర్ టమెంగ్ లాంగ్ లో జన్మించారు.

**వారి సంక్షేమం కోసం...!**

హైపో జాదోనాంగ్ గొప్ప యుద్ధ వీరుడు. మెసొపొటేమియా యుద్ధరంగంలో బ్రిటిష్ సేనతో యుద్ధం చేసినవాడు. ఈయనకు మెస్సె కింగ్ గా పేరుంది. తర్వాత ఆయన తన ఆలోచనలను మార్చుకొని సైనికాధికారి పదవికీ రాజీనామా చేసి భారతదేశానికి వచ్చారు. నాగాజాతి ప్రజల సమైక్యత, సంక్షేమం కోసం పనిచేయడమే లక్ష్యంగా ఎంచుకున్నారు. నాగాలలో ఉన్న విభిన్న వర్గాలను ఒకే తాటి పైకి తేవడానికీ ప్రయత్నించారు. ఆయన సంఘ సంస్కర్తగా పేరుగాంచారు. దేవాలయాలు నిర్మించారు. అనేక భక్తి గీతాలు, కీర్తనలు రచించారు. జలియాంగ్ రాంగ్ విశ్వాసాలలో సంస్కరణలు తెచ్చేందుకు కృషి చేశారు. ఆ సంస్కరణలతో కూడిన సంప్రదాయమే 'హరాకా' ఉద్యమం. హరాకా అనేది ఆధ్యాత్మిక ఉద్యమం. జలియాంగ్ రాంగ్ లు ఈశాన్య ప్రాంతంలో స్థానిక వనవాసీ సమాజంలో ఒక భాగం. వీరు మణిపూర్, నాగాలాండ్, అస్సాం రాష్ట్రాలలో వ్యాపించి ఉన్నారు. జేమె, లియాంగ్ మెయి, రాంగ్ మెయి ఈ మూడు వర్గాల సమష్టి నామమే జలియాంగ్ రాంగ్. ఈ మూడు భాషావర యాసలను 'కబుయి' 'కచ్చానాగా' అని మణిపూర్ పరిసర వాసులు పిలుస్తారు. యాంగ్ రాంగ్ తెగకు చెందిన ప్రజలు ముఖ్య అధిదేవత తికావో రాంగ్ ను కొలుస్తారు. ఆయనను సృష్టి కర్తగా పరమేష్టిగా భావిస్తారు. ఆయనే ప్రపంచాన్ని, దేవతలు, మానవులను సృష్టించారని నమ్ముతారు. ఇది హిందూ జీవన విధానం అని తెలుస్తున్నది. 1914 తర్వాత క్రైస్తవం ఈ తెగలలో ప్రవేశించి మతాంతరీకరణకు దారి తీసింది.



**వారి సంస్కృతిని పరిరక్షిస్తూ....!**

క్రైస్తవ మతవ్యాప్తిని గమనించిన హైపో జాదోనాంగ్ వనవాసీలకు గురువుగా మారి వారి ధర్మానికి తిరిగి చేరువ చేయడం కోసం అవిరళంగా కృషి చేశారు. భువన్ గుహను 'రాణిమా ' దర్శించి నప్పుడు అక్కడ ఒక మహా వ్యక్తిని చూశారు. ఆయనే జాదోనాంగ్. ఆయనను చూడగానే ఆధ్యాత్మిక గురువు దొరికినంత ఆనందంలో పొంగిపోయింది రాణిమా. ఆయన తేజోవంత దివ్య దర్శనం ఆమెను చాలా ప్రభావితం చేసింది. దీంతో ఆయనకు నమ్మిన బంటుగా మారి చేదోడు వాదోడుగా నిలిచింది. వీరిద్దరి సమిష్టి కృషి కారణంగా హరాకా ఉద్యమం బలపడింది. పరంపరాగతంగా.. వస్తున్న నాగా సంస్కృతి విదేశీ ప్రభావానికి లోనుకాకుండా చూడటమే ఈ ఉద్యమ లక్ష్యం. అందుకే దీనిని హరాకా (పవిత్రము) అన్నారు. ఈ ఉద్యమం మణిపూర్ పశ్చిమ జిల్లాలో, నాగాలాండ్ దక్షిణ ప్రాంతంలో, అస్సాంలోని ఉత్తర కఛార్ ప్రాంతంలో ఉధృతంగా కొనసాగింది. బ్రిటిష్ పాలకుల గుండెలలో గుబులు రేపింది. జాదోనాంగ్ ను పట్టుకోవడానికి వారు సకల ప్రయత్నాలు చేశారు. ఆయనను సమర్థిస్తున్న గ్రామాల నుంచి సామూహిక అపరాధ రుసుము వసూలు చేసేవారు. ఎవరూ ఆయనను సమర్ధిస్తున్నట్లు అనుమానం కలిగినా వెంటనే జైలులో పెట్టేవారు. చివరకు ఒక రోజు జాదోనాంగ్, గైడిన్యూ భువన్ గుహలోని దేవతను పూజించి, కంచిరానికి వస్తుండగా మణిపూర్ రాజ్య బ్రిటిష్ ఏజెంట్, ఆప్రాంత డిప్యూటీ కమిషనర్ కుట్ర పన్ని జాదోనాంగ్ ను నిర్బంధించారు. ఆయన నిత్యం ఆరాధిస్తుండే దేవతా మందిరాన్ని, విగ్రహాన్ని ధ్వంసం చేశారు. 1931, ఆగస్ట్ 29న ఆయనపై దేశద్రోహం నేరం మోపి ఉరి తీశారు.



## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్.**

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 09** నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వం ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరాలని ఎలాంటి అవకతవకలు లేకుండా నిరుపేదలైనటువంటి లబ్దిదారులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం దామరంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్ ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 600 స్క్వేర్ ఫీట్లలో మంచి నాణ్యతతో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వము వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సుజాత, కాంత్ రెడ్డి పటేల్, లక్ష్మీనారాయణ, హైమద్ , ఆసిఫ్, వాజీద్ ,తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఉరేసుకొని వ్యక్తి మృతి



**రామారెడ్డి జూన్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఆరుగొండ భాస్కర్ (36) కులం మున్నూరు కాపు, వృత్తి వ్యవసాయం, ఆదివారం రాత్రి ఇంటిలో ఉరివేసుకొని మృతి చెందడం జరిగిందని భార్య సుమలత (33) ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి మృతుడు భాస్కర్ శవాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రి కామారెడ్డి కి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని తరలించడం జరిగింది. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



బీబీపేట పట్టణ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం బీజేపీ పట్టణ అధ్యక్షుడు సూరి సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ గారు ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా నేడు బీబీపేట ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు నక్క రాజా, నారాయణ, మహేష్, నవీన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 9




## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

**-ఎంపీడీఓ ప్రభాకర్ ఛారికి వినతి పత్రం అందజేత**

**నాగిరెడ్డిపేట్,జూన్09(ప్రజాజ్యోతి):** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేపీసీ కార్యాచరణలో భాగంగా సోమవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారీకు ఆయా గ్రామా పంచాయితీ కార్యదర్శులు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గత 16 నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శులు తమ జీతాల నుండి ఖర్చు చేస్తూ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ జీతం నుండి ఖర్చు పెట్టుకోరన్నారు. డబ్బులు పెట్టలేక కార్యదర్శులు అప్పులపాలు అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైన పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని పెండింగ్ బిల్లులు చెల్లించి గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. ఓపిఎస్ లుగా పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులను జేపిఎస్ గా కన్వర్ట్ చేసి ఓపిఎస్ వ్యవస్థను పూర్తిగా రద్దుచేయాలన్నారు. అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న డీఎస్ ఆర్ యాప్ వల్ల చాల సమయం వృధా అవుతుందని,మా వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్న మొబైల్ ఫోన్లు వాడడం వలన మా యొక్క వ్యక్తిగత సమాచారం ఇతరుల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని ముఖ్యంగా మహిళా కార్యదర్శుల భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని,ఈ యాప్ ను తొలిగించి హాజరును మాన్యువల్ పద్ధతిలో సేకరించాలని లేదా పంచాయితీ కార్యాలయం వద్ద బయోమెట్రిక్ పరికరం ఏర్పాటు చేసి నిర్దిష్ట పని వేళలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కిష్టయ్య,సరేందర్,నరేష్,సంతోష్,మమతా,వనజ తదితరులు పాల్గొన్నారు.

## హస్తంలో హీట్?

**నిజామాబాద్ బ్యూరో, ప్రజాజ్యోతి, జూన్ 9 :** రెండో విడతలో మంత్రివర్గ విస్తరణలో కూడా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకి మొండి "చేయి" తప్పలేదు. మొదటి నుంచి జాబితాలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేరు ఉన్నప్పటికీ చివరి నిమిషంలో "చేయి" జారింది. దింతో సుదర్శన్ రెడ్డి తో పాటు ఆయన అనుచరులు అసంతృప్తి లో ఉన్నారు. సుదర్శన్ రెడ్డి సైతం రాజీనామా చేస్తామని హెచ్చరించారు. విషయం తెలియడంతో తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సుదర్శన్ రెడ్డి కి నచ్చజెప్పారు. కానీ ఆయన అనుచరులు మాత్రం రాజీనామాలు చేసారు.

బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కకపోవడం పార్టీ వర్గాల్లో అసంతృప్తికి దారి తీసింది. ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయనకు మద్దతుగా ఉన్న 31 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, పదవులకు సోమవారం రాజీనామా చేశారు. పదవులకు రాజీనామా చేసినవారు తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాల్సిందిగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు లేఖ పంపించారు. "స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు సుదర్శన్ రెడ్డిని మంత్రిగా నియమించకపోతే, బోధన్ నియోజకవర్గంలో పార్టీకి పెనువాళ్లు ఎదురవుతాయి," అని వారు లేఖలో హెచ్చరించారు. ఈ లేఖ బహిర్గతమవడంతో నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ వేడి పెరిగింది. ముఖ్యంగా రెండో విడత మంత్రి వర్గ విస్తరణ నేపథ్యంలో జిల్లాలో నేతల దృష్టి సుదర్శన్ రెడ్డిపై కేంద్రీకృతమవుతోంది. ఈ పరిణామాలపై పార్టీ ఉన్నత నేతలు త్వరలో సమీక్ష చేయనున్నట్లు సమాచారం.

**తదుపరి ఖాయం..**

మరోసారి మంత్రివర్గ విస్తరణ లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఖాయం అనే హామీ ఇవ్వడంతో వ్యవహారం సద్దుమానాగాడంతో కాంగ్రెస్ నేతలు వెనక్కి తగ్గారు. కానీ ఇంతకు ఎప్పటికి వరకు మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# భూభారతితో సమస్యలు పరిష్కారమయ్యేనా?



## భూ సమస్యల దరఖాస్తులు స్వీకరణ

**రామారెడ్డి జూన్ 09 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం ఘన్పూర్ గ్రామానికి చెందిన రైతుల భూముల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల ద్వారా 75 దరఖాస్తు స్వీకరించినట్లు తాసిల్దార్ ఉమలత, ఆర్ ఐ రవికాంత్, ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్టు అరెస్టుకు నిరసన

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 9:** కామారెడ్డి సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్టుకు నిరసనగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు, ప్రజాసంఘాల, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే సాక్షి సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ రావు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు మాట్లాడుతూ సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు ను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించారు. పత్రిక స్వేచ్ఛ కలిగిన జర్నలిస్టులపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కావాలనే అరెస్టుల పర్వం కొనసాగిస్తుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు చేస్తూ జర్నలిస్టులను వేధింపులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. కొమ్మినేని శ్రీనివాస్ రావును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా జర్నలిస్టు శ్రీనివాసరావుకు క్షమాపణ చెప్పి కేసులన్నీ కుట్టివేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల దరఖాస్తుల స్వీకరణ

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 9** బిబిపేట మండలంలోని రామచంద్రపురం గ్రామంలో రైతుల భూముల సమస్యల ఫిర్యాదులను స్వీకరించిన మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్. ఇట్టి సమస్యలను పరిశీలన చేసి పరిష్కారం చూపుతామని రైతులకు హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారికంగా సాగర్ ఆర్ ఐ మరియు రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

- రెవెన్యూ సదస్సులపైనే రైతుల ఆశలు
-ప్రతి గ్రామం నుండి వందకు పైగా దరఖాస్తులు
-ప్రతీ అప్లికేషన్ ఆన్ లైన్ లో నమోదు
ఇష్టారీతిన తిరస్కరించవద్దని ఆదేశాలు
క్షుణ్ణంగా పరిశీలించాకే నిర్ణయం?




**నాగిరెడ్డి పేట్,జూన్09(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయేమో అని రైతులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ భూముల కోసం ప్రవేశ పెట్టిన ధరణి చట్టంలో రైతులు సాధబైనామా,అసైన్మెంట్ భూమల పట్టాలు,సర్వే నెంబర్ మిస్సింగ్,ప్రభుత్వ నుంచి పొందినా భూమి పట్టాల కోసం ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్న సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ భూ భారతి చట్టంలోనైనా వీటికి పరిష్కారం దొరికేనా అని రైతులు ఎదురుచూస్తున్నారు. గడిచిన ఐదు రోజుల్లో రెవెన్యూ అధికారులు గ్రామల్లో రెవెన్యూసదస్సులు నిర్వహించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే ఈ రెవెన్యూ సదస్సులో ప్రతి గ్రామం నుండి 100 కి పైగా దరఖాస్తులు వస్తున్నాయి. స్వీకరించిన దరఖాస్తులను తహశీల్దార్ సిబ్బందితో ఆన్లైన్ లో పొందుపరుస్తు ఉన్నతాధికారులకు పక్కా సమాచారాన్ని చేరవేస్తున్నారు.వచ్చిన దరఖాస్తుల్లో కొన్నితహశీల్దార్ స్థాయిలో పరిష్కారం దొరికే సమస్యలు ఉన్నాయి. మరి కొన్ని రెవెన్యూ అధికారి స్థాయి వరకు పంపాల్సి ఉంటుంది అని అధికారులు చెప్తున్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి వద్ద పరిష్కరించలేని భూ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారన్నారు.దీంతో భూభారతి చట్టంలో మూడంచెల పద్ధతిలో భూసమస్యల పరిష్కారానికి దారి దొరకడంతో గడిచిన 10 సంవత్సరాలలో పరిష్కారం కాని సమస్యలు భూ భారతిలో పరిష్కరించుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తహశీల్దార్ లు గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సుల వివరాలను వెల్లడించారు. ఒక రోజు ముందు గ్రామంలో సమాచారాన్ని అందించి రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

**రైతులకు పరిష్కారం చూపే విధంగా ..**

రాష్ట్ర ప్రభుత్వానికి భూ భారతి చట్టం ప్రవేశ పెట్టి ఇప్పటికే ఉన్నత అధికారులతో మంత్రులు ఎన్నో సార్లు రివ్యూ మీటింగ్ లో పాల్గొని లోటు పాట్లను గుర్తించి రైతులకు పరిష్కారం చూపే ఏ విధంగా నూతల చట్టాన్ని రూపొందించారు. ఇదిలా ఉండగా రెవెన్యూ అధికారులకు సీసీఎల్ నుంచి కచ్చితంగా ఆదేశాల అందినట్టు తెలుస్తుంది. రైతులు చేసుకునే దరఖాస్తులను ఇష్టారీతినా తిరస్కరించవద్దని ఆదేశాలు అందినట్లు తెలుస్తుంది.ప్రతి దరఖాస్తును క్షుణంగా పరిశీలించిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలని అధికారులు తెలిపారు. నూతన చట్టంలో ప్రభుత్వ భూములకు పూర్తి రక్షణ దొరుకుతుందని అధికారులు చెప్తున్నారు.

## భూ సమస్యల కోసమే భూ భారతి చట్టం

**-తహశీల్దార్ శ్రీనివాస్ రావు**



భూమి సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టంను ఏర్పాటు చేసిందని, రైతులు వారి సమస్యలను రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు.భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని,ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహశీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు.ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.రెవెన్యూ సదస్సులో ప్రతి గ్రామం నుండి వందకుపైగా దరఖాస్తుల వస్తున్నాయని,ఇప్పటివరకు మండలంలోని రెవెన్యూ సదస్సుల ద్వారా 679 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డి వినతి పత్రం అందజేత
ఒపిఎస్ నుండి జేపీఎస్ ఉద్యోగులుగా మార్చాలి
నిధులు రాక సొంత డబ్బు వేచిస్తున్న వైనం
సర్వేల పేరుతో అదనపు భారం
పాలకవర్గాలు లేవు- ప్రత్యేక అధికారులు పట్టించుకోరు



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 09** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం పెద్ద కోడపగల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీ కాంత్ రెడ్డి కీ ఆయా గ్రామా పంచాయితీ కార్యదర్శులు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గత 16 నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శులు తమ జీతాల నుండి ఖర్చు చేస్తూ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ జీతం నుండి ఖర్చు పెట్టుకోరన్నారు.డబ్బులు పెట్టలేక కార్యదర్శులు అప్పులపాలు అవుతున్నట్లు తెలిపారు.ఇప్పటికైన పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని పెండింగ్ బిల్లులు చెల్లించి గ్రాంట్ విడుదల చేయాలని కోరారు.ఓపిఎస్ లుగా పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులను జేపిఎస్ గా చేయాలని, ఓపిఎస్ వ్యవస్థను పూర్తిగా రద్దుచేయాలన్నారు.అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న డీఎస్ ఆర్ యాప్ వల్ల చాల సమయం వృధా అవుతుందని,మా వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్న మొబైల్ ఫోన్లు వాడడం వలన మా యొక్క వ్యక్తిగత సమాచారం ఇతరుల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని అన్నారు.మహిళా కార్యదర్శుల భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని,ఈ యాప్ ను తొలిగించి హాజరును మాన్యువల్ పద్దతిలో సేకరించాలని లేదా పంచాయితీ కార్యాలయం వద్ద బయోమెట్రిక్ పరికరం ఏర్పాటు చేసి నిర్దిష్ట పని వేళలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులు పాల్గొన్నారు

# మంత్రివర్గంలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం

**మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్**

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 9** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గంలో మున్నూరుకాపు వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాజాగా మంత్రి వర్గ విస్తరణలో కాంగ్రెస్ సీనియర్ నేత, వేములవాడ శాసన సభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వకపోవడం రాష్ట్రంలో మున్నూరుకాపు వర్గం తీవ్ర అసంతృప్తిలో ఉన్నామన్నారు. నిబద్దత,నిజాయితీ గల మున్నూరుకాపు బిడ్డ ఆది శ్రీనివాస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా మంత్రి వర్గంలో చోటు ఇవ్వకుండా తప్పు చేసిందన్నారు. వైఎస్ రాజశేకరెడ్డికి ప్రియ శిష్యుడిగా కాంగ్రెస్ పయనాన్ని ప్రారంభించిన ఆదిశ్రీనివాసును విస్మరించడం ప్రభుత్వానికి సరికాదన్నారు. ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు వెన్నుదన్నుగా ఉంటున్న మున్నూరుకాపు వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. చాలా బాధకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకాపు వర్గంలో తీవ్ర చర్చ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్‌కు త్వరలో మున్నూరుకాపులు తగిన నిరసన తెలుపుతామన్నారు. తెలంగాణలో మున్నూరుకాపులు ఒక శక్తివంతమైన బీసీ సామాజిక వర్గంతో, లక్షలాది మందిని ఉన్న ఈ వర్గానికి మంత్రి వర్గంలో ఒక్కరికి కూడా చోటు కల్పించకపోవడం చాలా బాధకరమన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఆది శ్రీనివాస్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించకుంటే మున్నూరుకాపులు సునామిలో పెద్ద ఎత్తున నిరసనలు తప్పవన్నారు. ఇప్పటికైనా ఆయనికి న్యాయం చేసి మంత్రి వర్గంలో చోటు



కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టి గాడి అంజయ్య, కోశాధికారి కుంటి ఆంజనేయులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం

**కూలిన చెట్లు**

**ఆర్ అండ్ బి రోడ్డు పై విరిపడిన చెట్టు**

**విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**విరిగిపోయిన కరెంటు పోల్స్**

**కాలేజ్ వద్ద తెగిన 11 కేవీ ట్రాన్స్ ఫార్మర్ వైరు**

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

**అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థతో ఇళ్లలోకి వరద నీరు**

రామారెడ్డి జూన్ 09 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో భారీగా కురిసిన అకాల వర్షానికి చాలాచోట్ల అంతరాయం అదేవిధంగా చెట్లు విరిగిపోయాయి. కామారెడ్డి నుండి కామారెడ్డి వచ్చే ఆర్ అండ్ బి రోడ్డు పై చెట్టు విరిగిపోవడం జరిగింది. చాలా చోట్ల విద్యుత్తు స్తంభాలు విరిగి వైర్లు తెగిపోవడం జరిగింది. బీభత్సమైన గాలి దుమానం వలన చాలా చోట్ల ప్రజలకు అంతరాయం కలిగింది. విద్యుత్ సిబ్బంది. విద్యుత్ సరఫరా సరి చేసే పనిలో ఉన్నారు. లోతట్టు ప్రాంతాలు, నివాసపు కాలనీ ఏరియాలలో వర్షం నీరు నిల్వ ఉండడంతో అవస్థలు పడుతున్న పలు కుటుంబాలు, గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఇళ్లలోకి డ్రైనేజీ వర్షపు నీరు మురుగు నీరు రావడం జరుగుతుందని ప్రజలు ఆ ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ శాఖ వారు విద్యుత్ సరఫరా సరి చేస్తున్నారు. సమయ భావం పట్టే అవకాశం ఉందని సమాచారం. అదేవిధంగా పోలీస్ శాఖ కూడా వారి సూచనలను ప్రజలకు తెలపడం జరిగింది. ఈ యొక్క వరద బీభత్సం వలన పెంకుటిల్లు లు సైతం కురుస్తున్నాయి. రేకుల షెడ్లు తొలగిపోయాయి. ఇక గ్రామ ప్రజలు రోడ్డు పైకి వచ్చే ముందు జాగ్రత్తగా ఉండాలని స్వచ్ఛంద సేవకులు కోరుతున్నారు



## కాంగ్రెస్ పార్టీ హామీలను నిలబెట్టుకుంటుంది

**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 9.** సోమవారం మాచరెడ్డి మండల కేంద్రం అక్కాపూర్ గ్రామంలో కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగారపు రాజలింగం ఇందిరమ్మ ఇల్లు కడప పెట్టడం జరిగింది. రాజలింగం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముత్యాల వెంక రెడ్డి, మోత్కు నారాయణ, మద్దిగుంట భూమయ్య, నీరేటి నరసింహులు, అరిగే నర్సింలు, డి బాల నర్స్, నాగారం రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## తల్వేద - నందిపేట్ రోడ్డుపై కూలిన చెట్లు

**రాకపోకలకు తీవ్ర అంతరాయం**

నందిపేట్, జూన్ 9: తల్వేద గ్రామం నుండి నందిపేట్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఓ పెద్ద చెట్టు అకస్మాత్తుగా రోడ్డుపై పడిపోయింది. ఈ ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకోగా, అందిన సమాచారం ప్రకారం ఎదురుగా వచ్చిన బలమైన గాలుల కారణంగా చెట్టు వంగి రోడ్డుపై పడిపోయినట్లు చెబుతున్నారు. ఈ ఘటన వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారి పూర్తిగా మూసుకుపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయి, ప్రజలు గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఆలస్యం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం విస్తృతంగా స్పందించి చెట్టును తొలగించి రహదారిని క్లియర్ చేసిన తరువాతే ట్రాఫిక్ పునరుద్ధరించబడింది. వర్షా కాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

# భగీరథ నీటి సరఫరాలో మూడు రోజులు అంతరాయం

**గ్రామ పంచాయతీ బోర్లను వినియోగించుకోవాలి**

**బాన్సువాడ డివిజన్ ఈఈ స్వప్న**

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 09 జుక్కల్, బాన్సువాడ,బోధన్, ఎల్లారెడ్డి నియోగికవర్గంలోని గ్రామాలకు మూడు రోజులు పాటు నీటి సరఫరా నిలిచిపోయింది అని మిషన్ భగీరథ బాన్స్ వాడ డివిజన్ ఈఈ స్వప్న తెలిపారు.జుక్కల్ నియోజికవర్గంలో పరిధిలోని మిషన్ భగీరథ సింగూరు 145 ఎం ఎల్ డి వాటర్ ప్లాంట్ ప్రదాన పైపు లైన్ మెంటనెన్స్ మరమ్మతుల నిర్వహణ నిమిత్తం పంపు మోటార్లను నిలిపివేయడం జరిగిందని తెలిపారు.కావున బాన్సువాడ, జుక్కల్, బోధన్ , ఎల్లారెడ్డి నియోజకవర్గల పరిదిలోని గ్రామాలకు ప్రతీ రోజు అందించే నీటిసరఫరాలో అంతరాయం( తేదీ 09-06-2025 నుండి 11-06-2025 వరకు) కలుగుతోంది.కావున గ్రామాలలోని గ్రామ పంచాయితీలోని బోర్లను వినియోగించుకోవాలని కోరారు.

